## చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్.. బైక్‌లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను చూపిస్తున్న పోలీసులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మంగళ్‌పల్లి, హయత్‌నగర్, వనస్థలీపూరం పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగలించిన నాలుగు ద్విచక్ర వాహనాలను పోలీసులు రికవరీ చేశారు. దొంగనానికి పాల్పడ్డ వారు మైనర్లుగా గుర్తించి వారిపై ఇబ్రహీంపట్నం,హయత్‌నగర్,వనస్థలీపూరం పోలీస్ స్టేషన్లల్లో కెసులు నమోదు చేసి అరెస్టులు చేశారు. అరెస్టు అయిన మైనర్ పల్లలను జువెనైల్ హోమ్‌కు తరలించారు. వీరిపై గతంలో సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడ పలు దోంగతనాల కేసులు నమోదైనట్లు గుర్తించారు.మూడు స్ప్లెండర్,ఒక యమహా ఆర్‌ఎక్స్ 100 బైక్‌లను స్వాధీనం చేసుకు న్నారు.డిఐ బాబబయ్య,ఎస్ఐ మైబెల్లి,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ,క్రైం కానిస్టేబుల్ నగేష్,చంద్రశేఖర్‌లు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## భూ కబ్జాలకు పాల్పడుతున్న బడా కంపెనీ యాజమాన్యం

**- బీహారి కూలీలతో బాధితులకు బెదిరింపులు**

**- భూ అక్రమదారునికి పోలీసులు వత్తాసు**

**- ఫిర్యాదు చేస్తే తిరిగి బెదిరింపులకు పాల్పడుతున్న మాడ్గుల పోలీసులు**



కడీలు నాటుతున్న బీహారి కూలీలు

**మాడ్గుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**
మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 87,88లో గల 4-23 ఎకరాల పట్టా భూమిలో మూడు ఎకరాల భూమిని ఐఎంఆర్ ఆగ్రో సీడ్స్ కంపెనీ యాజమాని కబ్జా చేసేందుకు యాత్నిస్తున్నాడని బాధితుడు స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవేంద్ర చారి ఆవేదన వ్యక్తం చేశాడు.బాధితుడు రాఘవేంద్ర చారి కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...తాను 2019సంవత్సరంలో నల్లగొండ జిల్లా,చింతపల్లి మండలం,రాంనగర్ పోలెపల్లి గ్రామానికి చెందిన పడకోటి మల్లయ్య నుండి 4-23ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు చెప్పారు. కాగా ఇట్టి భూమిలో మూడెకరాల భూమిని పక్కనే ఉన్న ఐఎంఆర్ సీడ్స్ కంపనీ యజమాని ఐలయ్య తన కంపనీలో పని చేస్తున్న బీహార్ కూలీలతో బెదిరించి అక్రమంగా తన భూమిలోకి చొరబడి కడీలు పాతి కబ్జా చేయాలని చూస్తున్నారని ఆయన చెప్పారు.ఈ విషయంపై రెండు సార్లు మాడ్గుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండ తిరిగి తననే బెదిరిస్తున్నారని ఆరోపించారు.మరలా బుధవారం తిరిగి ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినా నిరాకరిస్తూ తనపై తిరిగి క్రిమినల్ కేసులు పెడుతామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసు ఉన్నత అధికారులు ప్రత్యేక చొరువ చూపి తనకు తగిన న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## తాండూరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం

**- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి**

**- నియోజకవర్గంలో రూ.108కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి, ఎమ్మెల్యే.

**తాండూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త :**
తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల, గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు నియోజకవర్గంలో రూ.108కోట్ల 48లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో కలిసి మంత్రి మహేందర్‌రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గావించారు. బషీరాబాద్ మండలం జీవన్గీ పంచాయితీ పరిధిలో కాగ్నా నదిపై రూ.8కోట్ల74లక్షలతో చేపట్టిన చెక్ డ్యాం, రూ. 6కోట్ల20లక్షలతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా తాండూరు మండలం నారాయణపూర్ గ్రామంలో రూ. 9కోట్ల2లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని, కాగ్నా నదిపై రూ. 16కోట్ల 80లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. అదేవిదంగా యాలాల, పెద్దెముల్ మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు రుణమాఫీ చేసి రైతు పక్షపాతిగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. దళిత బంధు పథకం ద్వార అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని, లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా ప్రతి ఒక్కరు బలపడాలని సూచించారు. అదేవిదంగా జీవన్గీ బ్రిడ్జి నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతులకు త్వరలో నష్టపరిహారం అందిస్తామని మంత్రి హామి ఇచ్చారు. పేదలకు అండగా ఉంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందకు సాగుతున్నామని మంత్రి అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యాక్రమాలతో పాటు వ్యక్తి గతంగా కూడా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అదేవిదంగా ప్రజల సౌకర్యార్థం బషీరాబాద్ మండలం నాగల్గా నుండి కొడంగల్ వరకు, అదేవిదంగా జీవన్గీ- మంతట్టి రోడ్డు సౌకర్యం ద్వార ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని రోడ్ల నిర్మాణాలకు తన వంతు కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఘట్‌కేసర్‌లో మార్కెట్‌కు శంకుస్థాపన

**-మంత్రి మల్లారెడ్డి రాక**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మునిసిపాలిటీలో గురువారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పర్యటిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. కొండాపూర్ సంస్కృతి కళాశాల వెనుక ప్రభుత్వభూమి సర్వేనంబర్ 229లో కూరగాయల, మాంసాహార మార్కెట్‌కు మంత్రి మధ్యాహ్నం 12 గంటలకు శంకుస్థాపన చేస్తారని ఆమె చెప్పారు. అనంతరం మున్సిపల్ నిధులతో కొనుగోలు చేసిన నూతన జేసీబీ వాహనాన్ని మంత్రి ప్రారంభిస్తారని, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన చిన్నపిల్లల ఫోటో థెరప్పీ వార్డును మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని చైర్‌పర్సన్ కోరారు.

## నేడు చాకలిధనిగుట్ట తండాకు మంత్రి రాక

**-కెటిఆర్ పర్యటనకు సర్వం సిద్ధం**



సిడి తండాలో గ్రామ పంచాయతీ భవనాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసిన దృశ్యం

**నందిగామ అక్టోబర్4,ప్రభాతార్త :**
నందిగామ మండలం చాకలిధనిట్టు తండాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,నూనత గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న మంత్రి కెటిఆర్ పర్యటనకు సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్,ఉప సర్పంచ్ విస్లావత్ రాణి గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో సర్వసిద్ధం చేశారు. మంత్రి దిగబోయే హెలిక్యాప్టర్ హేలిప్యాడ్ నిర్వహణను,పూర్తి బాధ్యతలను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పార్టీ సీనియర్ నేత మిట్టు నాయక్‌కు అప్పగించడంతో ఏక్కడ పోరపాట్లు జరగకుండా అన్ని విధాలు మంత్రి పర్యటనను విజయవంతం చేసేలా అహోర్నిశలు పర్యవేక్షిస్తున్నారు.

**గులాభీ జెండాతో అందరి జీవితాలకు వెలుగులు**

గులాభీ జెండాతో అందరి జీవితాలకు వెలుగులని చాకలిధనిగుట్ట తండా ఉప సర్పంచ్ విస్లావత్ రాణి,షాద్‌నగర్ ఎఎంసి డైరెక్టర్ విస్లావత్ గోపాల్ నాయక్ స్పష్టం చేశారు.వెనకబడిన గిరిజన తండాను సిఎం కెసిఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక చోరవతో గ్రామపంచాయతీని నిర్మించినందుకు వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## పేదల కోసమే గృహలక్ష్మి పథకం

**-ప్రొసీడింగ్స్ పత్రాలను పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి**

**-మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో 26వేల డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు**

**-10శాతం స్థానికులకు వచ్చేలా చర్యలు : మంత్రి**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మేడ్చల్ నియోజకవర్గంకు సంబంధించి గృహలక్ష్మి లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, తదితరులు



కలెక్టరేట్ వద్ద గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ అందజేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 4, ప్రభాతవార్త**
మేడ్చల్ నియోజకవర్గంలో అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ ప్రొసిడింగ్స్ పత్రాలు పంపిణీ చేసినట్లు, ఈ నియోజకవర్గ పరిధిలో నగర వాసుల కోసం 26వేల డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగినట్లు, వీటిలో స్థానికులకు 10శాతం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అందేలా తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మేడ్చల్ నియోజకవర్గంలోని పేదలకు గృహలక్ష్మి పథకం కింద ఇళ్ల నిర్మాణాల కోసం ఆర్థిక సహాయం మంజూరు ప్రొసిడింగ్స్(ఉత్తర్వు) పత్రాలను మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి సంక్షేమం తెలంగాణలో జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా సిఎం కృషి చేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ పేదల పక్షపాతి అని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద ధరఖాస్తులు చేసుకున్న వారు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని, మరో విడతలో వారికి వచ్చెలా చర్యలు తీసుకుంటామన్నారు. గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని నిర్మించిన వాటిలో 10శాతం స్థానికులకు అందేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం వల్ల సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. దళితబంధు, గృహలక్ష్మి, బిసి బంధు లబ్ధిదారులకు అందజేయటం జరిగిందన్నారు. గృహలక్ష్మి మొదటి విడత కింద మూడు వేలమందికి లబ్ధి చేకూరటం జరిగిందని, వీటితో పాటు ఆసరా ఫింఛన్లు, కల్యాణలక్ష్మి,షాదిముబారక్, రైతుబంధ వంటి పథకాలు నిరంతర ప్రక్రియగ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రెండోవిడతలో కూడ గృహలక్ష్మికి ధరఖాస్తులు చేసుకున్న వారికి లబ్ధిదారులకు త్వరలోనే అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, రోడ్లు,భవనాలశాఖ ఈఈ శ్రీనివాస్ మూర్తి, పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు,సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఎంఎస్‌కే అకాడమీ సేవలు అభినందనీయం

**- అరుణసుదీర్‌రెడ్డి**

**- గ్రాండ్‌ఎరీనలో న్యూజిలాండ్ ఎంఎస్‌కే క్రికేట్ పోటీలు**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ అక్టోబర్ 4 (ప్రభాతవార్త)**
క్రికేట్ రంగంలో అంతర్జాతీయ స్థాయికి దీటుగా నగరశివారు ప్రాంతమైన రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో క్రికేట్ పోటిలకు ఎంఎస్‌కే అకాడమీ శ్రీకారం చుట్టింది. ఈ పోటీలు గత వారం రోజులుగా కొనసాగుతున్నాయి. మహేశ్వరంలోని గ్రాండ్‌ఎరీన ఈ క్రికేట్ పోటీలు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా జరుగుతున్నాయని ఎంఎస్‌కే అకాడమీ ఛైర్మన్ శ్రీకాంత్ ప్రసాద్,గ్రాండ్‌ఎరీన స్పోర్ట్సు కౌంటి సంస్థ డైరక్టర్ వంగ అరుణసుదీర్‌రెడ్డిలు ఈ సంధర్భంగా పత్రికల వారితో తెలిపారు. తొలిసారిగా న్యూజిలాండ్ దేశానికి చెందిన అట్‌అక్సన్ క్రికేట్ క్లబ్ అధ్వర్యంలో అండర్ 16, అండర్ 19 వారితో ఎంఎస్‌కే అకాడమీకి చెందిన జట్టతో ఈ పోటిలు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రికేటర్ల నిర్వహణలో ప్రశాంతంగా పోటిలు నిర్వహించుకోవడం సంతోష దాయకమని అరుణసుదీర్‌రెడ్డిలు పేర్కొన్నారు.జిల్లా పరిధిలోని మహేశ్వరంలో ఇలాంటి పోటిలు మునుముందు మరిన్ని జరుపుకోవాలని ఆమే నేటి యువతకు పిలుపు నిచ్చారు.ప్రపంచములో నేడు క్రికేట్ ఆటకు ఎంతో ప్రముఖ్యత నెలకొందని ఆమే పేర్కోన్నారు. భారత దేశజట్టులో క్రికేట్ ఆటగాడిగా మంచి పేరుతెచ్చుకున్నా ఎంఎస్‌కే ప్రసాద్ ముందు చూపుతో భారతదేశంలోని యువత ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశలోని ఆంధ్ర,తెలంగాణ ప్రాంతాల్లో అనేక పట్టణాలు మున్సిపాల్టీల్లో ఎంఎస్‌కే పేరు మీదా అకాడమీపేరు నేటి యువతకు క్రికేట్‌లో శిక్షణలు తగిన మెలుకవలు నేర్పుతూ క్రికేట్ రంగానికే వన్నె తెస్తున్న ఆయన సేవలను ఆమే కొనియాడారు. ఇక ముందు కూడా క్రికేట్ క్రిడాకారులకు మరిన్ని ప్రోత్సహకాలు అందించాలని ఆమే కోరారు.విద్యార్థులు చదువుతోపాటు క్రిడారంగంలో మన రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆమే కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మేనేజర్ మనోజ్‌సాయి,టెక్నాలజి ఇంచార్జీ టి రాజ్‌కుమార్,గ్రాండ్‌ఎరీనా మేనేజర్ అశ్విన్ న్యూజిలాండ్ ఎంఎస్‌కే క్రీడాకారులు తదితరులు పాల్గోన్నారు.



## బతుకమ్మ చీరలతో ఆడపడుచుల్లో ఆనందం : ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
బతుకమ్మ చీరల పంపిణీతో అడపడుచుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కొత్తూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఆధ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేసీఆర్ స్పోర్ట్స్ కిడ్స్, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేం దర్‌యాదవ్‌తో కలిసి స్పోర్ట్స్ కిట్లను, బతుకమ్మచీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం అన్ని పండుగలను సమాన గౌరవంతో చూస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏమొస్తుందని అన్నవాళ్లకు సీఎం కేసీఆర్ అభివృద్ధితో జవాబు చెప్పా రన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు బతుకమ్మ చీరల పంపిణీ, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు ఉనా న్నయా అని ప్రశ్నించారు.

**క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిడ్స్ పంపిణీ....**

కొత్తూర్ మండలంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, స్పోర్ట్స్ కిడ్స్ పంపిణీ చేశారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ.... క్రికెట్ ఆడటం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు. అందుకే సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో ఓ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, తహసీల్దార్ జానకి, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, దేశాల అంజమ్మ, సర్పంచులు వడ్డె తులసమ్మ, మామిడి వసుందరమ్మ, రవినాయక్, కాట్న రాజు, సంతోష్ నాయక్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, బ్యాగరి యాదయ్య తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఓటర్ల తుది జాబితా విడుదల

**-వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 4, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్లు ఫైనల్‌గ 26లక్షల91వేల167మందికి చేరాయి. 4న బుధవారం సాయంత్రం జిల్లాలోని ఓటర్ల వివరాలను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అమోయ్‌కుమార్ ప్రకటించారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పురుషులు 3,06,854మంది, మహిళలు 2,88,486మంది, ఇతరులు 42మంది మొత్తం 5,95,382మంది ఓటర్లకు చేరినట్లు తెలిపారు. మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి పురుషులు 2,36,804మంది, 2,32,009మంది, ఇతరులు 9మంది మొత్తం 4,68,822మంది ఓటర్లకు చేరినట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి పురుషులు 3,51,307మంది, మహిళలు 3,17,793మంది, ఇతరులు153మంది మొత్తం 6,69,253మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి పురుషులు 2,34,575మంది, మహిళలు 2,12,828మంది, ఇతరులు 120మంది మొత్తం 4,47,523మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి పురుషులు 2,65,493మంది, మహిళలు 2,44,657మంది, ఇతరులు 37మంది మొత్తం 5,10,187మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పురుషులు 13,95,033మంది ఓటర్లు, మహిళలు 12,95,773మంది ఓటర్లు, ఇతరులు 361మంది ఉండగ మొత్తం 26,91,167మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. తుది ఓటర్ల జాబితాను ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మేడ్చల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అమోయ్‌కుమార్ ప్రకటించారు. అయితే డ్రాఫ్ట్ నుంచి పెరిగిన ఓటర్లు1,01,020 ఉండగ, తొలగించిన ఓటర్ల సంఖ్య 13,218మంది ఉన్నారు. ఎపిక్ కార్డులో మార్పులు 32,245మంది ఓటర్లు ఉన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాయిలుగౌడ్**

**-శామీర్‌పేట మండల కేంద్రంలో రిలే నిరహారదీక్షలు**



శామీర్‌పేట మండల కేంద్రంలో సిపిఐ రిలేనిరహారదీక్షలో మాట్లాడుతున్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్,పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట, అక్టోబరు 4, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించాలని, అర్హులైన వారికి ఇళ్లస్థలాల పట్టాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు రిలేనిరహారదీక్షలు చేపట్టారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండు రోజుల పాటు రిలేనిరహార దీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో ఇండ్లు లేని వారికి ఇళ్లస్థలాలు, పట్టాలు ఇవ్వాలన్నారు. మండల పరిధిలో ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించినందున అర్హులైన స్థానికులకు, భూములు కోల్పోయిన బాధితులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. దళితబంధు బిఆర్‌ఎస్ పార్టీ వారికే ఇవ్వటం ఎంత వరకు సబబు అని, అర్హులైన దళితులకు దళితబంధు ఇవ్వాలని ఆయన అన్నారు. ధరణి భూసమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. శామీర్‌పేటలో సర్వేనెంబరు 1284లో సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణాల కోసం అంతాయిపల్లి వాసుల భూములను స్వాదీనం చేసుకున్నారని, బాధితులకు న్యాయం చేయాలని భూములు ఇవ్వాలని, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటాలు చేస్తామని డిజి సాయిలుగౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కెఎంవి జిల్లా సహాయకార్యదర్శి డి.జంగయ్య, మండల నాయకులు ఎం.అనిత, యాంజాల శ్రీకోటి, జయశ్రీ, ఎ.నాగమణి, పి.మణెమ్మ, ఎన్.కలమ్మ, పి.మాణిక్యం, చీర్ల స్వప్న, డి.శ్యామల, జి.పద్మ, డి.అరుణ, బి.మంగ, డి.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకటాపూర్‌కు మంత్రి తలసాని రాక

**-డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లకు ప్రారంభోత్సం**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌కు గురువారం రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ విచ్చేస్తున్నారు. వెంకటాపూర్ సర్వేనంబర్ 174లో జిహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో 68 కోట్ల రుపాయలతో 800 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించారు. ఉదయం 11 గంటలకు మంత్రి తలసానితో పాటు ప్రజాప్రతినిధులు, జిహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొని 2బిహెచ్‌కె డిగ్నిటీ హౌసింగ్‌కాలనీకి ప్రారంభోత్సవం చేస్తారని ఘట్‌కేసర్ తహశీల్దార్ జి.కృష్ణ తెలిపారు.

## రోడ్డుపై తొలగించని మండపాలు..ప్రజల ఇబ్బందులు

**-పట్టించుకోని అధికారులు, పోలీసులు**

**-మండపాల తొలగింపుపై నిర్లక్ష్యం**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ఉత్సాహంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసి గణేశ్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. గణేశ్ నిమజ్జనం ముగిసినా రోడ్డుపై అడ్డంగా ఉన్న మండపాలను మాత్రం తొలగించకపోవదంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గణేశ్ ఉత్సవ కమిటీ, యువజన సంఘాల సభ్యులు వినాయకచవితికి మూడు, నాలుగు రోజుల ముందు నుంచే ఉత్సాహం చూపి మండపాల ఏర్పాటు చేసి నిమజ్జనం అనంతరం వాటిని తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. గణేశ్ ఉత్సవాలను ప్రజలకు అసౌకర్యం కల్గకుండా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అధికారులు, పోలీసులు ప్రకటనలు చేసి చేతులు దులుపుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పలు కాలనీలు, గ్రామాల్లో వీధుల్లో వినాయక మండపాలు వీధులలో అడ్డంగా ఉండటంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అడిగేవారు లేకపోవడంతో మున్సిపల్, పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. వినాయక చవితికి ముందు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసిన అధికారులు మండపాల తొలగింపుపై నిర్వహకులకు ఏలాంటి ఆదేశాలు జారీ చేయకపోవంతో వారు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు.



ఘట్‌కేసర్ బ్రూక్‌బాండ్‌కాలనీ తొలగించని వినాయక మండపం

# తెలంగాణ ఆడపడుచులకు దసరా కానుకగా బతుకమ్మ చీరలు

## -కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్



మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

**కడ్తాల్,అక్టోబరు 04 ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ పండగ నిలిచిందని, మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండగకు తెలంగాణ ఆడపడుచులు కొత్త చీరలు కట్టుకోవాలనే ఉద్దేశంతో సీఎం కెసిఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంగా ప్రభుత్వం సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల నేత కార్మికులకు ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కడ్తాల్ మండలానికి 9500 బతుకమ్మ చీరలు అందజేసినట్లు గత ప్రభుత్వాలు ఎవరు అమలు చేయని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ ప్రభుత్వం ద్వారానే అందుతున్నట్లు తెలిపారు. 2023 సంవత్సరానికి బతుకమ్మ చీరల తయారీలో తెలంగాణ ప్రభుత్వం 250 డిజైన్లతో 25 రంగులలో చీరలు తెలంగాణ ఆడపడుచుకు అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ప్రోత్సహించే విధంగా క్రీడా సామాగ్రిని గ్రామ పంచాయతీకి ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజులలో తెలంగాణ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతున్న వివిధ రాజకీయ దొంగలకు సరైన సమయంలో బుద్ధి చెప్తారని 2024లో తెలంగాణ, కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని వారన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, రాజకీయ దళారులను తరిమికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మండల రైతు అధ్యక్షుడు జోగువీరయ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు జంగమ్మ, గ్రామ రైతు అధ్యక్షుడు నరసింహ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, బిక్షపతి, గణేష్‌గౌడ్, అశోక్, రామ చంద్రయ్య, ఎంపిడిఓ రామకృష్ణ, ఎపిఎం రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, మహిళా సంఘం సభ్యులు వనిత, లావణ్య, శైలజ, భారతమ్మ, లక్ష్మమ్మ, యాదమ్మ, విజయ, వసంత, నర్సమ్మ పాల్గొన్నారు.

# తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## - గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



కాగ్నా నదిపై నిర్మించిన వంతెనను ప్రారంభిస్తున్న మంత్రి

**యాలాల అక్టోబరు 4,ప్రభాతవార్త :** తాండూరు నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేస్తానని రాష్ట్ర గనులు భూగర్భవనరుల శాఖ మంత్రి డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం యాలాల మండలంలో సుమారు 60 కోట్ల పైగా నిధులతో చేపట్టిన అభివృద్ది పనుల ప్రారంభోత్సవం,శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించారు.యాలాల మండలంలోని దేవనూర్ గ్రామంలో కాగ్నా నదిపై రూ.8కోట్లనిధులతో ఏర్పాటు చేసే చెక్ డ్యాం నిర్మాణాన్ని మంత్రి స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో కలిసి శంకు స్థాపన చేశారు.అదేవిధంగా లక్ష్మ నారాయణపూర్‌తాండూరు కాగ్నా నదివద్ద నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు.దాంతోపాటు అధాల్‌పూర్‌లో రూ.18 కోట్లతో నిర్మాణం చేపట్టే ఆర్‌ండ్‌బి రోడ్డు నిర్మాణాలకుమంత్రి శంకు స్థాపన చేశారు.మండలంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కరణం పురుషోత్తంరావు,మాజీ జడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి,దేవనూర్ ఆశన్న,చెన్నారం శివకుమార్,సురేందర్‌రెడ్డి,గ్రంధాలయ చైర్మన్ రాజుగౌడు.మంత్రి వెంకటయ్య,వివిధ మంలాలకు చెందిన నాయకులు. కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా ముందుకు



**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 04,(ప్రభాతవార్త):** దేశ ప్రజల అభివృద్యే లక్ష్యంగా బీజెపి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ పార్టీ సినియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వాచ్యు తాండ గ్రామ పంచాయితీలోని లోక్యతాండ నుంచి యువకులు, మహిళలు బీజెపి పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోది ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన దీమా వక్యం చేశారు.

**వాటర్ ప్లాంట్ల ఏర్పాటు**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గోవులబండ తాండ, నంద్య తాండ, లోక్యతాండలలో బుదవారం పాలమురు విష్ణువర్ధన్‌రెడ్డి ట్రస్టు ద్వార వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తాండాలలోని ప్రజలకు శుద్యమైన నీరు అందించేందుకు వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. మండలంలోని అన్ని తాండాలలో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షుడు కుర్మయ్య, మోహన్‌సింగ్, లింగం, రాజు, చన్నయ్య, విజయ్, శ్రీను. గోవిందు, మోహన్‌సింగ్, ఇస్తాతి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి తాలూకా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శిగా పద్మ అనిల్ ముదిరాజ్



**తలకొండపల్లి అక్టోబర్4,ప్రభాతవార్త :** కల్వకుర్తి తాలూకా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శిగా పద్మ అనిల్ ముదిరాజ్ ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా నియామక పత్రాన్ని ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షుడు శేఖర్ ముదిరాజ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నాపై నమ్మకంతో ముదిరాజ్ సంఘంలో ప్రధానమైన బాధ్యత అప్పగించిన కుల పెద్దలకు ,ముదిరాజ్ సంఘానికి దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదిరాజ్ సంఘం కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు పుట్ట శేఖర్ ముదిరాజ్ ,తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్ ముదిరాజ్ ,యువ నాయకులు చందు ముదిరాజ్,ముదిరాజ్ సంఘం యువజన మండల అధ్యక్షుడు పుట్ట నాగరాజు ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి ఎస్సైగా శ్రీను బాధ్యతలు

**తలకొండపల్లి అక్టోబర్4,ప్రభాతవార్త :** తలకొండపల్లి ఎస్సైగా సిహెచ్.శ్రీను బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.గతంలో తలకొండపల్లి ఎస్సైగా విధులు నిర్వహించిన వెంకటేష్ యాదవ్ సస్పెండ్ గురి అయిన తర్వాత 35 రోజుల పాటు ఎస్ఐ సీతారాంరెడ్డి ఇంచార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు.బుధవారం బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీను గతంలో హైదరాబాద్‌లోని మాదాపూర్ ట్రాఫిక్‌లో విధులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీను మాట్లాడుతూ... తలకొండపల్లి మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

## గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సిఎం లక్ష్యం

### -రాష్ట్ర ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షుడు మిట్టు నాయక్

### -చాకలిధని గుట్ట తండాలో హెలిప్యాడ్ పరిశీలన



చాకలిధనిగుట్ట తండాలో హెలిప్యాడ్ పరిశీలిస్తున్న మిట్టు నాయక్ తదితరులు

**నందిగామ అక్టోబర్4,ప్రభాతవార్త :** ఆదివాసి గిరిజనులు అన్ని రంగాలలో ఆత్మగౌరవంతో బతకాలన్నదే సిఎం కెసిఆర్ సంకల్పమని రాష్ట్ర ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షుడు మిట్టు నాయక్ స్పష్టం చేశారు.గురువారం నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండాలో నూతన నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించడానికి మంత్రి కెటిఆర్ రానున్న సందర్భంగా హెలిప్యాడ్ మరియు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నో పోరాటాలు,ఉద్యమాల ఫలితంగా మా తండాలో మా రాజ్యం కళ నేరవేరుసూనత మారుమూల గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.ఎల్లవేళలా అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ప్రత్యేక చొరవతో చాకలిధనిట్టు తండాకు నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించడం చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుందన్నారు.షాద్‌నగర్ పట్టణంలో ఎకరం భూమిలో బంజార గిరిజన భవనం నిర్మించడం గర్వకారణమని కితాబిచ్చారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం మూడు నెలల సమయం మాత్రమే ఉందని,ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త 90 రోజులు కష్టపడితే అధికారం మనదే సొంతం అవుతుందని అన్నారు. ఎళ్లవేళల నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే మృదుస్వభావి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను మూడోసారి గెలిపించుకుంటే మంత్రి కావడం ఖాయమని ఆయన హాయాంలో నియోజకవర్గం ప్రజలు మరింత పురోగతి సాధిస్తారని చెప్పారు.హెలిప్యాడ్ పరశీలనలో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్,జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి,రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు పాత్లవత్ కిషన్ నాయక్,గబ్రు నాయక్, జెట్టావత్ శ్రీను నాయక్,బిచ్యా నాయక్,తదితరులున్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 04,(ప్రభాతవార్త):** పోటోగ్రాపర్ల సంక్షేమ సంఘం జిల్లెడు చౌదరిగూడ మండల కమిటీని బుదవారం ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా రాములుగౌడ్,కోశాధిగా దత్తాత్రి, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా సైదులతో పాటు మంరి కొంతమందిని కార్యవర్త సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పోటో గ్రాపర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లింగంగౌడ్, మల్లేష్, బాలు. శేఖర్, అనిల్, సోమేష్, తదితరులు ఉన్నారు.



నూతనంగా ఏర్పటు అయిన పోటోగ్రాపర్ల సంక్షేమ సంఘం సభ్యులు

## నర్కూడలో బతుకమ్మ చీరలు పంపిణీ



**శంషాబాద్ అక్టోబర్4,ప్రభాతవార్త :** శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో బుధవారం బతుకమనమ చీరలను పంపిణీ చేశారు.స్థానిక సర్పంచ్ సునిగంటి సిద్దులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మహిళాలకు చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,ఎంపిటిసి గౌతమి అశోక్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మండలికి ఎంపిటిసి చేయూత



**శంషాబాద్ అక్టోబర్4,ప్రభాతవార్త :** మహిళా మండలి సభ్యులు సమావేశాలు సభలు నిర్వహించుకునేందుకు వీలుగా శ్రతంజీలను అందజేసినట్లు కవ్వగూడ,సుల్తాన్‌పల్లి గ్రామాల ఎంపిటిసి యాటకారి సంగీత సిద్దేశ్వర ముదిరాజ్ తెలిపారు.కవ్వగూడ గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మహిళలకు చెత్రంజీ అందజేసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు వివరించారు.మహిళా మండలికి ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైన వాటిని అందిస్తానని సిక్తేశ్వర్ ముదిరాజ్ తెలిపారు.

## నేడు గునగల్‌లో బతుకమ్మ చీరెల పంపిణీ

**యాచారం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని నేడు మండల పరిధిలోని గునగల్ గ్రామంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ భాషలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామశాఖల బిఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్ట ర్లు, నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్వర్గీయ ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి



ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**శంకర్‌పల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీ హోం మంత్రి ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తన సొంత నిధులతో జన్వాడలో ఏర్పాటు చేసిన ఇంద్రారెడ్డి విగ్రహాన్ని ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్యలతో కలిసి ఆమె బుధవారం ఆవిష్కరించారు. జన్వాడలో ఆడబిడ్డలు జన్మించిన తల్లులకు ఒక్కొక్కరికి రూ.16 వేలను అందజేశారు. ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పాటలు పాడారు, ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల అడ్డ ఇంద్రారెడ్డి అడ్డా అని అన్నారు.చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ఇంద్రారెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. సొంత నిధులతో గౌడి చర్ల వెంకటేష్ ఇంద్రారెడ్డి విగ్రహాన్ని నిర్మించడం నిజంగా సంతోషించదగిన విషయ మని అన్నారు. గౌడిచర్ల వెంకటేష్ మరిన్ని పదవులు అధిరోహించి ఇంకా ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, సొసైటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, మిర్జాగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్, ఎంపిటిసి నాగేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### -డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి

**కడ్తాల్,అక్టోబరు 04 ప్రభాతవార్త :** కాలుష్య రహిత సమాజ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనవాస్‌రెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి హైదరాబాద్ శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై గూడూరు శ్రీనివాస్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలన్నారు. మొక్కలు అడవులుగా మారితే కాలుష్యాన్ని నివారించడంతోపాటు వర్షాలు అధికంగా పడే అవకాశాలు ఉన్నాయని, దాంతో రైతులు పండించే పంటలకు సాగునీరు అందుతుందని,అదేవిధంగా సాగు,తాగునీటికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చానాయక్, సర్పంచ్‌లు శంకర్, రామ్, నరెందర్, మండల కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, నాయకులు బిచ్యానాయక్, మండల గౌడ సంఘం అధ్యక్షులు మల్లేష్‌గౌడ్, సత్యంయాదవ్, చేగురి వెంకటేష్, రామకృష్ణ, హీరాసింగ్, యాదయ్యగౌడ్, భానుకిరణ్, క్యామ రాజేష్, గురిగిళ్ల లక్ష్మయ్య, రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా బిఎన్ఆర్ ట్రస్టు

**యాచారం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన భాషమోని హలీమా హఠాత్తుగా అపెండిసైటిస్‌తో భాదపడుతూ నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి బుధవారం హాస్పిటల్‌కు చేరుకుని భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోవేదనకు గురి కావద్దని, ఎల్లప్పుడూ బిఎన్ఆర్ ట్రస్టు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## సభను విజయవంతం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 04,(ప్రభాతవార్త):** రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ మండల నాయకులకు బుదవారం పిలుపునిచ్చారు. మంత్రి కేటీఆర్ గురువారం షాద్‌నగర్‌లో నిర్వహిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ



**తలకొండపల్లి అక్టోబర్4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీలో కెసిఆర్ ప్రవేశపెట్టిన బతుకమనమ చీరలను ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి కిష్టమ్మ,ఉప సర్పంచ్ శ్రీకాంత్,ఎంపిఒ రఘు ,సెక్రటరీ చంద్రశేఖర్,నాయకులు శ్రీధర్ రెడ్డి,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్,కరుణాకర్ రెడ్డి, దశరథం,బుజ్జ్య,మధు చారి,నాయకులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

**6న ఎస్ఎఫ్ఐ మండల మహాసభ**

**యాచారం, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ఈ నెల 6వ తేదీన యాచారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కె. విప్లవ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతరం విద్యార్థుల, సామాజిక సమస్యలపై పోరాడుతూ అధ్యయనం, పోరాటం నినాదంతో దేశ సమైక్యత, సమగ్రతల కోసం కృషి చేస్తున్న సంఘం భారత విద్యార్థి సమాఖ్య అన్నారు. విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ మండల మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గొల్ల, కురుములకు నగదు బదిలీ ద్వారా గొర్రెలను పంపిణీ చేయాలి : అవిశెట్టి శంకరయ్య




సమావేశంలో మాట్లాడుతున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అవిశెట్టి శంకరయ్య

**యాచారం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొల్ల, కురుమలకు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నగదు బదిలీ ద్వారా ఇవ్వాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అవిశెట్టి శంకరయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు పగడాల యాదయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం యాచారం మండల కేంద్రంలోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రెండవ విడత గొర్ల పంపిణీకి నగదు బదిలీ చేయాలని, సకాలంలో మందులు, వైద్యం అందించాలని, కోరారు. అనంతరం 21 మందితో గొర్రెల, మేకల పెంపకందారుల మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అచ్చన్న రమేష్, ప్రధాన కార్యదర్శి బర్ల మల్లేష్, సహాయ కార్యదర్శి రెడ్డమోని రమాదేవి, గౌర మల్లేష్, ఉపాధ్యక్షుడు దండు భాషయ్య, కోశాధికారి చిట్టె మల్లేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా రెడ్డమోని జంగయ్య, కలకొండ పర్వతాలు, చంద్రయ్య, నక్క వెంకటేష్, మహేష్, రాజు, సత్యనారాయణ, ఐలేష్, బండ జంగయ్య, పాండు, బర్ల కృష్ణ, మల్లేష్, జెనిగే శ్రీశైలం, లక్ష్మీలను ఎన్నుకున్నారు.

## అన్ని వీధులలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతాం



సీసీరోడ్ల నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య,

**ఆమనగల్లు, అక్టోబర్04, ప్రభాతవార్త:** ప్రజావసరాలకనుగుణంగా మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలతో కలిసి అన్నారు. అన్ని వీధులలో సీసీరోడ్లు, అండర్‌డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టి పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 6వవార్డులో 260 మీటర్ల పొడవున 14లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్‌సింగ్‌తో కలిసి భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు ఆచారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్‌లు ముఖ్య అతిథిగా హాజరైనారు. బీసీ హాస్టల్ వెనుక భాగం చాకలి పకీర నివాసం నుండి రచ్చ శంకరయ్య నివాసం వరకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజాకాంక్ష మేరకు అభివృద్ది కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని, అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోఆప్షన్‌మెంబర్లు మేడిశెట్టి శ్రీధర్, గజ్జె యాదమ్మ, పాష, కాలనీవాసులు గోట యాదయ్య, దేవ్‌సింగ్, సత్యంసింగ్, గుజ్జరి శ్రీను, పాతకోట వెంకటయ్య, లక్ష్మణ్‌సింగ్, సంకోజు శ్రీశైలం, కోట్ల నారాయణ, పల్లె వెంకటయ్య, పల్లె శ్రీను, పల్లె బాలయ్య, గజ్జె శ్రీనివాస్, గజ్జె రాఘవేందర్, సీతారాంనాయక్ తదితరులు ఉన్నారు.

## ఆడపడుచులకు కానుకగా బతుకమ్మ చీరలు

### -వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి



చింతలపల్లి గ్రామంలో మహిళలకు చీరలను అందజేస్తున్న వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్04, ప్రభాతవార్త:** దసరా పండుగ సంధర్భంగా తెలంగాణ సర్కారు ఆడపడచులకు కానుకగా బతుకమ్మ చీరలను పంపిణి చేస్తుందని మండల వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలను కానుకగా అందజేస్తుందని ఆయన వివరించారు. ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో సర్పంచ్ మంజుల యాదయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావుతో కలిసి జక్కు అనంతరెడ్డి మహిళలకు చీరలను పంపిణి చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సంస్కృతికి నిరాధరణకు గురైందని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సంప్రదాయాలకు పెద్దపీఠ వేస్తూ అన్ని రంగాలలో అభివృద్ది పథంలో దూసుకుపోతున్నదన్నారు. అనంతరం బతుకమ్మ చీరలను మహిళలకు అందజేసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమార్, విజేందర్, నరేందర్, బాలరాజు, జంగయ్య, ప్రతాప్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింహ్మారెడ్డి, బొజ్జయాదయ్య, గొర్రె పర్వతాలు, లక్ష్మారెడ్డి ఉన్నారు.




## తెలంగాణలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

**-గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రచారం**

**-టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**



నందిగామలో కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేస్తున్న వీర్లపల్లి శంకర్ తదితరులు

**నందిగామ అక్టోబర్4,ప్రభాతవార్త :**
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని కార్యకర్తలు సైనికులవలే పని చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.బుధవారం నందిగామ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటికి కాంగ్రెస్ కార్యాక్రమంలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 6 సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తాయని అన్నారు.అంతకుముందు మోత్కులగూడ గ్రామానికి చెందిన 50మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చెరినట్లు వీర్లపల్లి స్పష్టం చేశారు.నియోజకవర్గంలో ఎ మండలానికి వెళ్లిన ,ఏ ఊరుకువెళ్లిన కాంగ్రెస్ 6 పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతుండటం శుభ పరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,బి.చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిలెల రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బి.జంగయ్య గౌడ్,బి.కృష్ణారెడ్డి,బోమ్మగల నర్సింలు,తడకల జంగయ్య,పిట్టెల రాములు,చిల్కమారి నర్సింలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు.

## బిసిలు సంఘిటితం కావాలి ..హక్కును సాధించాలి



**తాండూర్ టౌన్ అక్టోబర్4,ప్రభాతవార్త :**
బిసిలు సంఘిటితం కావాలని హక్కును సాధించుకోవాలని బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పేర్కొన్నారు.బుధవారం తాండూరు పట్టణంలోని ప్రగతి కోచింగ్ సెంట్ ప్రాంగణలోని బిసి జేఏసి మండల మరియు కళాశాలల కమిటీల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ హాజరై మాట్లాడుతూ.... దేశంలో పులుల,ఆవుల ,సంఖ్యల ఘనంకాలు ఉన్నాయి కానీ జనాబాలో మెజార్టీగా ఉన్న బిసి కులాల గణన శాతబ్ధికాలం గడుస్తున్న ఈ ప్రభుత్వాలు కుల గణన చేయకపోవడం చాలా భాదకరం అని కేంద్ర ప్రభుత్వంలో బిసి అని చెప్పుకునే ప్రధాని తక్షణమే బీహార్ రాష్ట్రం తరహాలో జన గణనతో పాటు కుల గణన చేపట్టి ఆయన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా చట్టసభలో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు.అనంతరం బిసిలందరిని ఏకం చేయాలని చట్టసభలో బిసి రిజర్వేషన్ అమలు చేయాలని బిసిల కులగణన చేపట్టాలని తెలంగాణ బిసి జేఏసి తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వర్త నేషనల్ పీపుల్సన ఫ్రండ్ చైర్మన్ నారగోని ,జిల్లా ప్రెసిడెంట్ మైల్వార్ రాము గౌడ్,తాండూరు పట్టణ అధ్యక్షుడు నరేష్ గౌడ్,వివిధ మండల అధ్యక్షులు లక్ష్మణ్ ,ఇస్మాయిల్,రాజు ,సత్యనారాయణ,వివిధ కళాశాలల అధ్యక్షులు విజయ్,మహేష్, సమ్మీర్,రహమాన్,సతీష్ గౌడ్,అనిల్ కుమార్,సాయి కుమార్, అశోక్, వంశీ కృష్ణ,బావని ప్రసాద్,నందు, పవన్,హర్షవర్ధన్, నరేష్,శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విజయ్, బాలు,చందు,శ్రీశైలం,భాను,తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ప్రభుత్వం పెద్దపీట



బతుకమ్మ చీరల పంపిణీ అనంతరం జరిగిన సభలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**శంకర్‌పల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**
యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శంకర్‌పల్లిలో రూర్బన్ నిధులతో రూ.1.80 కోట్లతో నిర్మించిన ఆడిటోరియంను, మోకిల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి కెసిఆర్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశ వ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయ లక్ష్మి ప్రవీణ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, సొసైటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీందర్ గౌడ్, సర్పంచ్‌లు శ్రీనివాస్, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసిలు సరిత, వెంకటరెడ్డి, కౌన్సిలర్లు శ్వేతా పాండురంగారెడ్డి, లక్ష్మమ్మ రాంరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆశాలకు కరువైన ప్రభుత్వ ఆశీర్వాదాలు

**-నందిగామలో బిక్షాటన చేసిన ఆశావర్కర్లు**

**నందిగామ అక్టోబర్4,ప్రభాతవార్త :** పనికి తగిన వేతనం అమలు పరుస్తూ ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నందిగామ మండల కేంద్రంలో ఆశావర్కర్లు వినూత్న రీతిలో బిక్షాటన చేశారు.బాలితలు,గర్భిణీలు మాత శిశువుల ఆరోగ్యం కోసం ఐసిడిఎస్ ఏర్పాటు చేసి ఎనోనన సంవత్సరాల నుండి సేవలందిస్తున్న ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆశావర్కర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన నిత్యవసర ధరలతో ఏమి కోనలేక తినలేక దుర్భర జీవితాలు గడుపుతున్నామని విచారం వెలిబుచ్చుతూ రహదారులపై ఉన్న హోటళ్ల వద్ద కనిపించిన వ్యక్తుల వదనద భిక్షాటన చేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుండి వచ్చిన ఆశవర్కర్లు ఉన్నారు.



నందిగామలో బిక్షాటన చేస్తున్న ఆశవర్కర్లు

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం : మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్



రాంపూర్ గ్రామంలో హథ్ సే హథ్ జోడో కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్,

**కోట్‌పల్లి,అక్టోబరు 04, ప్రభాతవార్త;**
వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వెంట ఉన్నారని తనను ఈసారి గెలిచి చూపిస్తే వికారాబాద్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో హథ్ సే హథ్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటికి కాంగ్రెస్ తీసుకోచ్చిన ఆరు గ్యారెంటీ హమీలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ ప్రాంతానికి చేసింది ఏమి లేద న్నారు. వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు తప్పా ఏమి లేదని బీఆర్ఎస్ పార్టీ ఒక మోసపూరితమైన పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే మహిళలకు ప్రతి నెల రూ, 2500, మరియు రూ,500, వందలకే గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి అలాగే రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరానికి రూ,15000, లాగే కైలు రైతులకు కుడా రూ,15 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ కూలీలకు గాను రూ, 12000, వేలు వరి పంటకు రూ, 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200, యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇంట్లు పథకం ద్వారా రూ. ఇల్లు నిర్మించుకునికే రూ, 5 లక్షలు ఉద్యమకారులకు 250,చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వడం జరుగుతుందన్నారు. యువకుల కోసం యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు రూ, 5 లక్షల విద్యా భరోసా కార్డు మరియు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్‌నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వృద్దులకు చేయూత పథకం ద్వారా నెలవారి పింఛను రూ,4 వేలు ఇవ్వడం జరుగుతుందని అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా ద్వారా రూ, 10 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత కాంగ్రెస్ పార్టీ హయంలో ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజురు చేయడం జరిగిందన్నారు. పేదల కోసం ఇలాంటివి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక మోసపూరితమైన పార్టీ అని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంత వరకు అమలు చేయలేదన్నారు. ప్రతి పేద కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామని ఇప్పుడు ఏమైందన్నారు. పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇల్లు ఏమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేయడం తప్పా చేసింది ఏమి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, వికారాబాద జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ అన్సారీ వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పి, నర్సింహరెడ్డి, వాహిద్ మియా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మధవ్, రాజిరెడ్డి, నర్సిములు, అనంత్‌రాములుగౌడ్, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధుల వరద

**- రోడ్లు,మౌలిక వసతులకు రూ.93.85 కోట్లు మంజూరు**

**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక చొరవతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి నిధుల వరద కొనసాగుతున్నదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ అభివృద్ధి పనులకు నియోజకవర్గానికి రూ.93.85కోట్ల నిధులు విడుదలైనట్లు ఆయన తెలిపారు.గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.17.6 కోట్లు, హెచ్ఎండిఏ ద్వార రూ13.50కోట్లు, ప్రత్యేక అభివృద్ధి నిధి ద్వార రూ. 9.95కోట్లు,నియోజకవర్గ అభివృద్ధి నిదులు రూ.9 కోట్లు, మినరల్ ఫండ్ ద్వార రూ.5.36కోట్లు, గ్రంధాలయాల అభివృద్ధికి రూ.కోటి,డిగ్రీ కళాశాల పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.71లక్షలు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. మున్సిపాలిటీలల్లో అభివృద్ధి పనులకు తెలంగాణ పట్టణ మౌళిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ ద్వార రూ.35కోట్లు, టిఎస్ఐఐసి ద్వార రూ.2 కోట్ల నిధులను ప్రత్యేకంగా విడుదల చేయించినట్లు ఆయన చెప్పారు. గడిచిన నాలుగున్నార ఏండ్లల్లో రూ.2931కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుండి రాబట్టి ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు.ప్రస్తుతం రూ.93.85కోట్ల నిధులను మంజూరు చేయించి మిగిలిన గ్రామీణ రోడ్లను,ప్రజలకు మౌళిక వసతులు కల్పించే పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.సిఎం కెసిఆర్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి అడిగినన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధిలో అగ్రగామిగా నిలవడానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అన్నారు.గతంలో రూ.కోటి మంజూరు కావడం గగనంగా ఉండేదని కెసిఆర్ పాలనలో వందల కోట్లు నియోజకవర్గానికి తెగలిగామని చెప్పారు.ఖానాపూర్ గేటు నుండి బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.3.50కోట్లు, బాటసింగారం పాత హైవే రోడ్డు నిర్మాణానికి రూ.3కోట్లు, మిని స్టేడియం నిర్మాణానికి రూ.2.50కోట్లు, కుత్బుల్లాపూర్ నుండి గౌరెల్లి రోడ్డు నిర్మాణానికి రూ.1.30కోట్లు, మంచాల-జాపాల-ఆగపల్లి రోడ్డుకు రూ.4.30కోట్లు, కొర్రేముల్-బాచారం రోడ్డుకు రూ.1.30కోట్లు, మాల్ నుండి కిషన్‌పల్లి-కొత్తపల్లి రోడ్డుకు రూ.4కోట్లు, తులేకలాన్-దర్మన్నగూడ రోడ్డుకు రూ.80లక్షలు, నందివనపర్తి- చౌదర్‌పల్లి రోడ్డుకు రూ.76లక్షలు, ఎలిమినేడు-సాహెబ్‌గూడ రోడ్డుకు రూ.50లక్షలు, తాళ్లపల్లిగూడ-చిత్తాపూర్-మంచాల రోడ్డుకు రూ.2.50కోట్లు, ఎలిమినేడు-మాదాపూర్ రూ.కోటి, మంచాల-లింగంపల్లి రోడ్డుకు రూ.కోటి, నందివనపర్తి కొమ్మోనిబావి రోడ్డుకు రూ.40లక్షలు,అయ్యవారిగూడ రోడ్డుకు రూ.40లక్ష నిధులను పంచాయితీ రాజ్,హెచ్ఎండిఏల ద్వార మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఎలిమినేడు, కప్పపహడ్,తుర్కగూడలో టిఎస్ఐఐసి ద్వార రూ.2కోట్లు రోడ్లకు, డ్రైనేజీలకు మంజూరు చేయించామన్నారు.పట్టణ మౌళిక వసతుల కార్పొరేషన్ ద్వార తుర్కయాంజాల్‌కు రూ.15కోట్లు, పెద్దంబర్‌పేట్‌కు రూ.10కోట్లు, ఆధిబట్ల, ఇబ్రహీంపట్నం మున్సిపాలటీలకు చెరో రూ.5కోట్ల చొప్పున నిధులు విడుదల చేయించినట్లు చెప్పారు. డిఎంఎఫ్ ద్వార అబ్దుల్లాపూర్మెట్‌కు రూ.1.3కోట్లు, మంచాలకు రూ.76లక్షలు,ఇబ్రహీంపట్నం మండలానికి రూ.99లక్షలు, యాచారం రూ.1.65కోట్లు, పెద్దంబర్‌పేట్ రూ.39 లక్షలు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి రూ.30లక్షలు, ఆదిభట్ల మున్సిపాలిటికి రూ.24లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఎస్‌డిఏఫ్ ద్వార ఇబ్రహీంపట్నం మండలం రూ.1.20లక్షలు, అబ్దుల్లాపూర్మెట్ రూ.2.5కోట్లు, మంచాల రూ.2.66కోట్లు, యాచారం రూ.1.71కోట్లు, పెద్దంబర్‌పేట రూ.71లక్షలు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి రూ.66లక్షలు ,తుర్కయాంజాల్ రూ.78లక్షలు, ఇబ్రహీంపట్నం గ్రంధాలయానికి రూ.75లక్షలు, డిగ్రీ కళాశాలకు రూ.71లక్షలు, మంచాల గ్రంధాలయానికి రూ.26లక్షల నిధులు విడుదల చేయించినట్లు ఎమ్మెల్యే వివరించారు. ప్రస్తుతం చేపట్టే పనులను వెంటనే పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు పర్యాటక అభివృద్ధి పనులకు రూ.18.64కోట్లు మంత్రి కెటిఆర్ ప్రత్యేకంగా ఇప్పించారన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి తదితరులున్నారు.

## తెలంగాణ ప్రభుత్వంలో మహిళలు సంతోషంగా ఉండాలి



దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

**కీసర,అక్టోబరు4,ప్రభాతవార్తః**
తెలంగాణ ప్రభుత్వంలో మహిళలు సంతోషంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.బుధవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మహిళలకు బతుకమ్మ చీరలను,స్పోర్ట్ కిట్‌లను అందచేశారు.అనంతరం కీసర మండల పరిషత్ కార్యాలయం వద్ద 31 షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా చూసే పేదల మనిషి అని.. దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని అభివృద్ధి,సంక్షేమ పథకాలు చేపడుతూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తున్నారని ఈ విషయంలో అనేన పథకాలే రూపొందించి వాటిని విజయవంతంగా కొనసాగించడం జరుగుతుందని అన్నారు. ఆసరా ఫించన్లు,కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్,రైతుబంధు వంటి పథకాలు సైతం నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష,మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కౌన్సిలర్లు మాదిరెడ్డి పావని నరహరిరెడ్డి,పాండాల అనురాధ యాదగిరిగౌడ్,శ్రీహరిగౌడ్,కో ఆప్షన్ సభ్యులు వహిదా బేగం,మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య,మేనేజర్ వెంకటేషం,శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్‌లు ఆకిటి మహేందర్‌రెడ్డి,నాయకపు మాధురి,పుట్ట రాజు ముదిరాజు,ఎంపిటిసి పండుగ కవిత శశికాంత్,మాజీ ఎంపిటిసి బెలిదె రమేష్ గుప్తా,మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి సింగారం నారాయణ,నాయకులు పాల్గొన్నారు.

## అసలైన అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

**- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల డిమాండ్**



విలేకరుల సమావేశంలో కేటీఆర్ మోసపూరిత వాగ్దానాలంటూ చూపిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

**షాద్‌నగర్, అక్టోంబర్ 4, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గంలో నిర్మించిన ఇండ్లను నేడు పంపిణీ చేయడానికి సిద్దం చేస్తున్న ప్రభుత్వం అసలైన అర్హులకు, పూరిగూడిసెలో ఉండే బీదవారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుదర్శన్ ఆఫీసులో ఆ పార్టీ సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, రఘు, చెంది తిరుపతిరెడ్డి తదితరులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు పర్యాయలు అధికారం చేపట్టినా నేటి వరకు లబ్ధిదారులకు సరియైన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేయలేకపోయారని వారు విమర్శించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 1760 డబుల్‌బెడ్ రూం ఇండ్లను నిర్మించారని, వాటిని సరియైనా లబ్ధిదారులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా మోసం చేస్తుందని వారు ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో 2018లో షాద్‌నగర్ నియోజకవర్గానికి వచ్చిన మంత్రి కేటీఆర్ పాతజాతీయ రహదారి నిర్మాణం పనులకు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు, ఆడిటోరియం పనులకు, మిషన్ భగీరథ పనులకు శంకుస్థాపనలు చేసి వెళ్లారు. నేటి వరకు అవి అసంపూర్తిగా మిగిలిపోయాయని వారు ఎద్దేవా చేశారు. ఇప్పుడు మళ్లీ షాద్‌నగర్‌కు ఏ మోహం పెట్టుకొని వస్తున్నారని వారు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను దండుకుంటున్నారని వారు మండి పడ్డారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందనే భయంతో బీఆర్ఎస్ పార్టీ వాళ్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అందుకు ఉదయం లేచింది మొదలు కాంగ్రెస్ వాళ్ల ఇండ్ల చుట్టు తిరుగుతున్నారని వారు ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూర్తి వాగ్దానాలు చేస్తుందని నియోజకవర్గంలోని ప్రజల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. మళ్లీ నియోజకవర్గంలో కేటీఆర్ పర్యాటనకు వస్తున్నారని, మళ్లీ మోసపూర్తి వాగ్దానాలు చేస్తారని వాటిని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. గత రెండు పర్యాయాలుగా బీఆర్ఎస్ పార్టీ షాద్‌నగర్‌లో చేసిన వాగ్దానాలు నెరవేర్చాని పనుల గురించి వారు మీడియా ముందు వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శన్, మునవార్, పాల్గొన్నారు.

## కీసరలో డబుల్ బెడ్ రూం ఇండ్లకై నిరసన

**కీసర,అక్టోబరు4,ప్రభాతవార్తః**
పేదలకు చెందవలసిన ప్రభుత్వ పథకాలు అధికార పార్టీ నాయకుల అనుచరులకు ఫలహారంగా మారాయని మేడ్చల్ నియోజకవర్గ సిపిఐ ప్రధాన కార్యదర్శి అన్నారు.బుధవారం కీసర అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల సిపిఐ సహయ కార్యదర్శి వివి రవి నాయక్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు చెందవలసిన డబుల్ బెడ్ రూం ఇండ్లు నిరుపేదలకు కాకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం సిగ్గు చేటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి నిజమైన పేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని,ఇల్లు స్థలం ఉన్న వారికి గృహలక్ష్మీ కింద 3 లక్షలు కాకుండా 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములను కాపాడాలని కబ్జాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కీసర భూదాన భూమిలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.దమ్మాయిగూడ,నాగారం మున్సిపాలిటీలలో డబుల్ బెడ్ రూంల ఇండ్లు సర్వేలో అవకతవకలు సరిచేసి మళ్లీ సర్వే చేయాలని,నిజమైన లబ్దిదారులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బికేఎంయూ జిల్లా అధ్యక్షులు రాములుగౌడ్,గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప, మండల సహయ కార్యదర్శి రవి నాయక్,భవన కార్మిక సంఘం జిల్లా నాయకులు నర్సింహులు,మహిళా సమైక్య నాయకురా లు ధీరావత్ కమిటి బాయ్ తదితరులు పాల్గొన్నారు.



కీసరలో డబుల్ బెడ్ రూం ఇండ్లకై నిరసన చేస్తున్న మేడ్చల్ నియోజకవర్గ సిపిఐ ప్రధాన కార్యదర్శి వివి రవి నాయక్

## ఆర్ఎంపి వైద్యుడిపై హత్యాయత్నం కేసులో ఇద్దరు రిమాండ్

**తాండూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులో గత నాలుగు రోజుల క్రితం ఆర్ఎంపి వైద్యుడిపై గుర్తు తెలియని వ్యక్తుల హత్యాయత్నం కేసులో పోలీసులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని బుదవారం రిమాండ్‌కు తరలించినట్లు తాండూరు పట్టణ ఎస్ఐ రావూఫ్ తెలిపారు. గత నెల 30న తాండూరు పట్టణంలో పాతతాండూరుకు చెందిన ఆర్ఎంపి వైద్యుడు మోహినోద్దిన్‌పై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు చికిత్స కోసం వచ్చి కత్తితో దాడిచేసిన విషయం తెలిసిందే. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. బుదవారం తాండూరు పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారివద్ద నుండి కత్తిన స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వివరించారు. విచారణలో భాగంగా ఆర్ఎంపి వైద్యుడు మోయినోద్దీన్ వద్దకు ఇద్దరు నిందితులు చికిత్స నిమిత్తం సంప్రదించగా వారికి కొన్ని మందులతో పాటు నిమ్మకాయ, తాయత్తు ఇచ్చాడు. మందులను వేసుకోవాలని, లాగే నిమ్మకాయను పడుకునేటప్పుడు దిండుకింద పెట్టుకోవాలని చెప్పి పంపించాడు. అయితే, వ్యాధి తగ్గక పోవడంతో ఇద్దరు వ్యక్తులు గత నెల 30న తిరి ఆర్ఎంపి వైద్యుడి వద్దకు వచ్చారు. దీంతో వైద్యుడు వ్యాధి తగ్గడానికి సమయం పగుతుందని, ఇంకా అధనంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఇద్దరు వ్యక్తులు ఆవేశానికి గురై డబ్బులు ఇవ్వలేమని తేల్చి చెప్పారు. అయితే, డబ్బులు ఇవ్వక పోతే వైద్యుడు మంత్రాల ద్వార ఏదైనా హాని చేస్తాడని భయపడి కత్తితో దాడి చేశారని, వైద్యుడు గట్టిగా అరవడంతో వారు పోయినట్లు విచారణలో తెలిందని ఎస్ఐ రావూఫ్ వెల్లడించారు.

## బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయులకు సన్మానం



బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**కొడంగల్,అక్టోబర్ 4ప్రభాతవార్త**
ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో భాగంగా బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులు సన్మానించారు.బుధవారం మండల పరిధిలోని హస్నాబాద్ క్లస్టర్ జీహెచ్ఎం మారుతి నారాయణను క్లస్టర్ ఉపాధ్యాయులందరూ పూలమాలలు,శాలువాలతో సన్మానించారు.అలాగే మండల విద్యాధికారి రాంరెడ్డి,రావులపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు శ్యామలమ్మ,జడ్పీహెచ్ఎస్‌తో పాటు జడ్పీహెచ్ఎస్ హస్నాబాద్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కేసీ.వెంకటేషలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బల్లయ్య,ఇల్లూరు క్రాంతికుమార్,మహేందర్‌సింగ్, రాజారత్నం,రాజు,సిద్ది మల్లేష్,సంధ్య,హరిత, బసవలింగమ్మ,అన్నపూర్ణ,కీర్తి,అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ అసెంబ్లీ ఓటరు తుది జాబితా విడుదల

**-బీఎల్ఓల దగ్గర పరిశీలించుకోవాలి : తహశీల్దార్ విజయ్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ విజయ్‌కుమార్

**కొడంగల్,అక్టోబర్ 4ప్రభాతవార్త**
కొడంగల్ నియోజకవర్గం-72 ఓటరు తుది జబితాను విడుదల చేయడం జరిగిందని,బూత్ లెవల్ అధికారుల(బీఎల్ఓ) దగ్గర ఓటరు జాబితాలో పేర్లను పరిశీలించుకోవాలని అసెంబ్లీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,తహశీల్దార్ బి.విజయ్‌కుమార్ తెలిపారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొత్తగా 10,835 మంది ఓటర్లు నమోదైయ్యారని చెప్పారు.నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,30,251 మంది ఓటర్లు ఉన్నారని, అందులో1,14,140 మంది పురుషులు,1,16,099 మంది మహిళా ఓటర్లతో పాటు ఇతరులు 12 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.నియోజకవర్గంలోని గ్రామాల్లో పనిచేస్తున్న బూత్ లెవల్ అధికారుల దగ్గర తుది ఓటరు జాబితా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.బూత్ లెవల్ అధికారుల దగ్గర ఉన్న ఓటరు జాబితాలో ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో బొంరాస్‌పేట్,దుద్యాల,దౌల్తాబాద్ తహశీల్దార్‌లు వెంకటేష్, అనంద్‌రావు, సి, విజయ్ కుమార్,ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఎం.శివకుమార్,డిప్యూటీ తహశీ ల్దార్ సురేష్‌కుమార్‌లతో పాటు అఖిలపక్షం నాయకులు ఆర్.మోహన్‌రావు,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,సీపీఐ నాయకులు శ్యాసుందర్,సయ్యద్ హర్షద్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోడి చిత్రపటానికి క్షీరాభిషేకం



మేడ్చల్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త ః**
రాష్టానికి గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రకటించి మంజూరి చేయడంతో పాటు విశ్వవిద్యాలయానికి గిరిజన వనదేవతలు సమ్మక్క సారలమ్మ పేరుతో నామకరణం చేసినందుకు గాను ఆయన చిత్రపటానికి మేడ్చల్‌లో బిజెపి నాయకులు పాలాభిషేకం నిర్వయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల గిరిజన మోర్చ అధ్యక్షుడు గోపి నాయక్, బిజెపి మేడ్చల్ అసెంబ్లి కన్వీనర్ మోహన్‌రెడ్డి, నాయకులు జగన్‌గౌడ్, అంజనేయులు, పోచయ్య, సునీత, సుధాకర్ నాయక్, వెంకటేష్ నాయక్, విజయ్ నాయక్, వినోద్ నాయక్, రతన్ రాథోడ్ నాయక్, నర్సింహ నాయక్, రాజు నాయక్, రవి నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి

**-బిఆర్ఎస్ రాష్ట నాయకుడు కార్తీక్ రెడ్డి**



**శంషాబాద్ అక్టోబర్4,ప్రభాతవార్త :** దివంగత నేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తానని ఆయన కుమారుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు.శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామం వద్ద ఆయన తుదిశ్వాస వదిలిన చోట నిర్మించిన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.శంషాబాద్ మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ,స్థానిక సొసైటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ గౌడ్,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పథంలో నడపడం కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.యువతకు ఉద్యోగాలు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం కోసం కృషి చేస్తానని అన్నారు.ఇంద్రారెడ్డి జీవించి ఉంటే ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యేవారు అని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పేర్కొన్నారు.ఆయన అకాల మరణంతో జిల్లా ప్రజలు ఎనలేని భవిష్యత్తు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుడాల కృష్ణ గౌడ్,గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్,నీళ్ల శ్రీధర్ గౌడ్,ప్రవీణ్, నరేందర్, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.